అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన

- ముగిసిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్
- జాతీయ స్థాయికి 29 ఎగ్జిబిట్లు ఎంపిక
- విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్, ఎమ్మెల్యే

సర్టిఫికెట్, మెమోంటో అందజేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 9 : మండలంలోని పోలేపల్లి ఎస్‌వీకేఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన గురువారంతో ముగిసింది. 863 ప్రదర్శనల్లో ఇన్‌స్పైర్ విభాగంలో 29 ప్రదర్శనలు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయి. అదేవిధంగా 35 ప్రదర్శనలు సదరన్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యాయి. కార్యక్రమానికి కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జాతీయస్థాయికి ఎంపికైన ప్రదర్శనల విద్యార్థులకు మెమోంటోతోపాటు సర్టిఫికెట్లను అందజేశారు. జాతీయ స్థాయి ప్రదర్శనలు ఈనెల 20నుంచి 25వ తేదీ వరకు పాండిచ్చేరిలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారు అనుకున్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ఆలోచనలు ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఎస్సీఆర్టీ డైరెక్టర్ రమేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి 863 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఈవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో మంజూలాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎబనైజర్, మార్కెట్ చైర్మన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజేందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ నిత్యానందం, మాజీ సర్పంచులు బాల స్వామిగౌడ్, వెంకటేశం, సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పవర్‌ప్లాంట్‌కు నివేదిక రూపొందించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

అప్పిరెడ్డిపల్లి శివారులో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేటరూరల్, జనవరి 9: మండలంలోని అప్పిరెడ్డిపల్లి శివారులో సర్వే నెంబర్ 17లోని ప్రభుత్వ స్థలాన్ని గురువారం పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. ఆ సర్వే నెంబర్‌లో మొత్తం ప్రభుత్వ భూమి ఎంత ఉందని ఆర్డీవో రాంచందర్‌నాయక్‌ను అడిగి తెలుసుకొన్నారు. మొత్తం 57.28 ఎకరాల భూమి ఉందని ఆర్డీవో తెలిపారు. అందులో దక్షిణ భాగంలో 10 ఎకరాల స్థలంలో మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు నివేదిక తయారు చేయాలని ఆర్డీవోకు ఆదేశించారు. అనంతరం భైరంకొండ, అమ్మిరెడ్డిపల్లి శివారులోని ప్రభుత్వ స్థలాలను ఆర్డీవో రాంచందర్‌నాయక్, డీటీ రామకృష్ణ, సర్వేయర్లు పరిశీలించారు.

పోలీసు సేవలపై అభిప్రాయాలను తెలపాలి

క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ జానకి

- ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జనవరి 9 : తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను తెలుపాలని ఎస్పీ జానకి అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ పోలీసు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌ను ఎస్పీ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలు ఎంతో విలువైనవన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి లింక్ ఓపెన్ చేసి అందులో ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్‌లు, ఈ చాలన్ (ట్రాఫిక్ చాలన్) పాస్‌పోర్టు ధ్రువీకరణ ఇతర అంశాలపై అభిప్రాయాలను తెలుపాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, డీటీసీ డీఎస్పీ గిరిబాబు, వన్‌టౌన్ సీఐ అప్పయ్య, టూటౌన్ సీఐ ఎజాజ్, రూరల్ సీఐ గాంధీ, స్పెషల్ బ్రాంచ్ సీఐ శివకుమార్, ఆర్ఎస్సై కృష్ణయ్య, నగేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

షీటీం సేవలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

భూత్పూర్, జనవరి 9 : షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పంచవటి హైస్కూల్(క్రిస్టియ స్కూల్)లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలపై ఎన్నో రకాల వేధింపులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు షీటీం పనిచేస్తున్నదన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు, బాలకార్మికులను నియంత్రించేందుకు చైల్డ్‌లైన్ (1098) నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆపదలో 100, 1098 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికలకు త్వరగా పెళ్లి చేయరాదన్నారు.

కార్యక్రమంలో రూరల్ ఎస్సై గాంధీ, భరోసా కేంద్రం ఇన్‌చార్జి సుజాత, షీటీం సభ్యులు వనజ, రఘు, కరస్పాండెంట్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నారాయణపేట, జనవరి 9: ప్రజాపాలన ప్రభుత్వం తూతూమంత్రంగా కొంతమంది రైతులకు మత్రమే రుణమాఫీ చేసిందని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు గురువారం కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్ మట్లాడుతూ.. ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీని ఆగష్టు వరకు పూర్తి చేస్తామని.. ఇప్పటివరకు కూడా పూర్తి స్థాయిలో చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి, నర్సింహులు, రాము, అంజయ్య, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలి

ప్రశంసాపత్రం అందుకుంటున్న కళాకారులు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 9 : జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీల్లో జిల్లా కళాకారులు ప్రతిభ చాటాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జానపద గీతాల (బృందం) పోటీల్లో జిల్లా కళాకారులు రజతం పతకం సాధించారు. స్వామి వివేకనంద జయంతి సందర్భంగా ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి జానపద పోటీలకు జిల్లా కళాకారులు గురువారం స్టేడియం మైదానం నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా కళాకారులను క్రీడా సంఘాల నాయకులు అభినందించారు.

సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

ఊట్కూర్, జనవరి 9 : విద్యార్థినులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కృష్ణంరాజు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు, అంటరానితనం, ర్యాగింగ్ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినయంతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

న్యాక్‌లో ఉత్తమ గ్రేడ్ సాధించాలి

పీయూ నూతన సంవత్సరం క్యాలెండర్–2025 ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

- పీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 9 : బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులంతా పూర్తి సమన్వయంతో ముందుకు సాగుతూ న్యాక్‌లో పాలమూరు యూనివర్సిటీ ఉత్తమ గ్రేడ్ సాధించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని పీయూ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీయూ నూతన సంవత్సరం క్యాలెండర్–2025ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వీసీ మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, ఓఎస్డీ మధుసూదనరెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.ప్రవీణ, సంయుక్త సంచాలకులు భాస్కర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

ట్రైనీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాగనూర్, జనవరి 9 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా రూ.15వేలు అందించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట గంటపాటు నాయకులు, రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. రైతుభరోసా రూ.15వేలు ఏడాదికి ఇస్తామని గొప్పలు చెప్పి నేడు అమలు చేయడం చేతకాక రూ.12వేలే ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చి నేడు ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ సర్కారు మోసం చేస్తున్నదని మండిపడ్డారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ గరీమ నరులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచులు నర్సింహులు, శివరాజ్ పాటిల్, మధుసూదన్ రెడ్డి మలింగ, శివప్ప, అమ్రేశ్, రామకృష్ణ, ఈశ్వర్ యాదవ్, నరసింహ, దేవ, తాయప్ప, మల్‌రెడ్డి, రవికుమార్, బసంరెడ్డి, జమీల్, అశోక్ గౌడ్, మారెప్ప, సుల్తాన్ అమ్మపల్లి, నరసింహులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ఊట్కూర్, జనవరి 9 : చిన్నారులకు ఆటపాటలతో చదువు నేర్పించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాసీల్దార్ రవి అన్నారు. గురువారం మండలంలోని అమీన్‌పూర్‌లో అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన వసతి పరిశీలించారు. తాజా కూరలతో వండిన ఆహార పదార్థాలను వడ్డించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ఊట్కూర్, జనవరి 9 : టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో పోటీతత్వం పెంచుతాయని తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి అన్నారు. వివేక్ నేతాజీ జయంతుత్సవాలను పురస్కరించుకొని 5,7,9వ తరగతి విద్యార్థులకు తపస్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంవో విద్యా సాగర్, తపస్ జిల్లా కార్యదర్శి నర్సింహ, మండల అధ్యక్షుడు కృష్ణ, కిశోర్, పృథ్వీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న తపస్ నాయకులు

బీడీకార్మికుల భృతిని పెంచాలి

మరికల్, జనవరి 9: బీడీ కార్మికులకు జీవన భృతిని యజమానులు వెంటనే పెంచాలని టీయూసీఐ నాయకుడు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు జీవన భృతిని 2016 నుంచి రూ.4వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనంతో పని చేస్తున్న బీడీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

యువక మండలి అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి

మరికల్, జనవరి 9: మరికల్ యువక మండలి అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డిని గురువారం యువకులు ఎన్నుకున్నారు. గ్రామంలోని యువక మండలి భవనంలో ఉపాధ్యక్షుడిగా గేన్‌ధరాజ్, కోశాధికారిగా అంజిలప్ప, సంయుక్త కార్యదర్శులుగా మహిందర్‌రెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి, క్రీడా కార్యదర్శిగా అశోక్, సంస్కృతిక కార్యదర్శిగా రాజశేఖర్‌ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్యవర్గాన్ని యువకులు సన్మానించారు.

టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలి

మరికల్, జనవరి 9: వైకుంఠ ఏకాదశికి దర్శన టోకేన్లను అందించడంలో విఫలం చెంది ఏడుగురు మృతికి కారణమైన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోదిగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మరికల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు.

నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 9 : తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ ఆశవర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆశవర్కర్లతో కలిసి మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకు చేపడుతున్న కార్యక్రమానికి ఆశవర్కర్లు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

నేడు రైతు దినోత్సవం

కృష్ణ, జనవరి 9 : మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ పాఠశాలలో శుక్రవారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ యువ నాయకుడు శివరాజ్ పాటీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సధాకర్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్, ఎంపీడీవో జానయ్య, తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎస్సై నవీద్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కృష్ణ, జనవరి 9 : మండలంలోని హిందూపూర్ యూపీఎస్ పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో జానయ్య శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సామగ్రి, సరుకులను పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు

మక్తల్, జనవరి 9 : మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి శశికళ, గుర్లపల్లికి చెందిన అనిత రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు తరలివెళ్లినట్లు పీడీ రూప గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 19న కల్వకుర్తిలో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి ఖోఖో క్రీడల్లో ఇద్దరు విద్యార్థినులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. 11వ తేదీ వరకు వరంగల్ జిల్లాలోని గీసుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

14న వాలీబాల్ టోర్నమెంట్

దేవరకద్ర, జనవరి 9 : మండలంలోని గోపన్‌పల్లిలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బుచ్చన్న గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు 8555955063 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలో పాల్గొనేవారు ప్రవేశ రుసుము రూ.1000 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

హన్వాడ, జనవరి 9 : వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌కుమార్, జిల్లా కార్యదర్శి శేఖర్, నాయకులు వెంకటేశ్, కృష్ణ, ర్యాకమయ్య, రాకేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ..

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో నాగ్యానాయక్

నవాబ్‌పేట, జనవరి 9 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంఈవో నాగ్యానాయక్ పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు శ్యాంసుందర్‌రెడ్డి, రామకృష్ణ, భూపతిసింగ్, శ్రీనివాస్, నర్సింహులు, మహేశ్, భీంరెడ్డి, సరోజ, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

మక్తల్, జనవరి 9 : మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన శాలంబిన్, ఉమర్, మహ్మద్ ఫయాజ్‌ను గురువారం ముస్లిం మత పెద్దలు, షేక్ చాంద్ ఫైజుల్ ఉల్ ఉలూమ్ దర్గాలో ఘనంగా సన్మానించారు.

సంక్రాంతికి స్పెషల్ బస్సులు

నారాయణపేటరూరల్, జనవరి 9: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 10నుంచి 13వరకు హైదరాబాద్ నుంచి నారాయణపేటకు స్పెషల్ బస్సులు నడపనున్నట్లు డీఎం లావణ్య ప్రకటనలో తెలిపారు. అలాగే పండుగ తర్వాత 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పేట నుంచి హైదరాబాద్‌కు స్పెషల్ బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

వివరాలు తెలుసుకుంటున్న నాయకులు

నారాయణపేట రూరల్, జనవరి 9: పాఠశాల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండి మెనూ ప్రకారం అందజేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కొలంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహ కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్నం 12:30గంటలు అయినప్పటికీ వంటలు వండక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నీటి కొరత కారణంగా వంటలు వండడం ఆలస్యమైందని వంట నిర్వాహకులు తెలిపారు. కొంతకాలంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించడం లేదని, నాణ్యతగా వండడం లేదన్నారు. ఇకనుంచి ప్రతిరోజూ మెనూ ప్రకారం వంటలు వండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విక్టర్‌పాల్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మూసాపేట, జనవరి 9 : మండలంలోని దాసరిపల్లి మహాత్మా బాలకృష్ణ బ్రహ్మేంద్ర యోగీశ్వర స్వామి ఆశ్రమంలో గురువారం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆశ్రమ ధర్మకర్త మిథున్ కుమార్ ఆధ్వర్యంలో వాస్తు జ్యోతిష్య పండితులు మహా గౌరి ఉపాసకులు మురళీకృష్ణ, అన్న ప్రసాదం ఫౌండేషన్ చైర్మన్ సంధ్య గ్రామానికి చెందిన పేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

'ఉపాధి' పనుల్లో రూ.2.75లక్షల అక్రమాలు

- కన్మనూర్‌లో విచారణ చేసిన విజిలెన్స్ అధికారులు
- క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన

కూలీలను విచారిస్తున్న అధికారులు

మరికల్, జనవరి 9: మండలంలోని కన్మనూర్‌లో ఐదేళ్లుగా ఉపాధి హామీ పనుల్లో రూ.2.75 లక్షల అక్రమాలు జరిగాయని, పనులు చేయని వారికి డబ్బులు వేసి ఫీల్డ్ అసిస్టెంట్ వారినుంచి డబ్బులు వసూలు చేసుకున్నారని గతంలో గ్రామ యువకులు కలెక్టర్, ఎంపీకి ఫిర్యాదు చేశారు. గతంలో విచారణ చేసిన అధికారులు ఫిల్డ్ అసిస్టెంట్, ఏపీవోను సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారు. కాని డబ్బులు రికవరీ చేయక పోవడంతో యువకులు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా.. గురువారం విజిలెన్స్ ప్రధాన అధికారి ఉమారాణి, డిప్యూటీ డైరెక్టర్ ఉషారాణి మొదట ఎంపీడీవో కార్యాలయంలో గతం నుంచి ఎంపీడీవోలు, ఏపీవోలుగా పని చేసిన వారిని విచారించారు. అనంతరం కన్మనూర్ జీపీ కార్యాలయంలో కూలీలతో విచారణ చేశారు. కొంతమంది కూలీలు పని చేసినట్లు, మరికొంత మంది పనులు చేయనట్లు విజిలెన్స్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జీపీ కార్యాలయంలో గ్రామస్తులు రెండువర్గాలుగా విడిపోయి ఘర్షణకు దిగడంతో పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అనంతరం విజిలెన్స్ అధికారి ఉమారాణి మాట్లాడుతూ.. పనులు చేయకుండా డబ్బులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పనులు చేసిన వారికి నష్టం జరుగుతుందన్నారు. ఇంట్లో ఉన్న మహిళలు, హైదరాబాద్‌లో ఉన్న యువకులు పనులు చేసినట్లు రికార్డు నమోదు చేసి వారినుంచి ఫోన్ పే ద్వారా డబ్బులు వేసుకున్నట్లు కొంతమంది అధికారులకు చెప్పడంతో ఆశ్చర్య పోయారు. కూలీలను విచారించిన అనంతరం క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించారు. పనుల గుర్తింపు సంఖ్య తప్పుగా నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవెన్యూ ప్లాంటేషన్ సక్రమంగా చేపట్టలేదని, పశువుల పాక, కల్లం నిర్మాణాలు తదితర వాటిని పరిశీలిస్తే అక్రమాలు జరిగినట్లు రుజువు కనబడుతుందన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనతో పాటు రికార్డుల పరిశీలన అనంతరం పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. అనంతరం కూలీలతో లిఖిత పూర్వకంగా అభిప్రాయాలను తీసుకున్నారు. ప్రత్యేక్షంగా నిధులు అక్రమాలు జరిగినట్లు కనిపిస్తున్నాయని, ఇందులో ఎవరెవరు ఉన్నారనేది బయటకు తీస్తామని తెలిపారు. కార్యక్రమంలో గతంలో మరికల్‌లో పని చేసిన ఎంపీడీవోలు, ఏపీవోలతోపాటు డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, మక్తల్ ఎంపీడీవో రమేశ్, ఉపాధి హామీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన వాటిని కొనుగోలు చేయదలిచారు:

1. నందిపేట్ గ్రామం, మూసాపేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల, సర్వే నెం. 58/ఉ1లో ఎక.0.28 గుంటలు (ఎక. 0.33 గుంటలు విస్తీర్ణంలో) విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు–శ్రీ కావలి రాములు తండ్రి హనుమంతు (యజమాని) యొక్క టైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నంబర్ టి01210010042 కలదు.
2. నందిపేట్ గ్రామం, మూసాపేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల, సర్వే నెం. 58/ఉ2లో ఎక.0.16 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు–శ్రీ సందుల నాగరాజు తండ్రి చిన్న బురన్న (యజమాని) యొక్క టైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నంబర్ టి01210010047 కలదు.
3. నందిపేట్ గ్రామం, మూసాపేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల, సర్వే నెం.58/ఉ1లో ఎక.0.16 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు –శ్రీ సందుల శేఖర్ తండ్రి చిన్న బురన్న (యజమాని) యొక్క టైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నంబర్ టి01210010011 కలదు.

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయిలు లేవని భావించబడును మరియు ఆతరువాత అందిన ఏవేని క్లెయిలు పరిగణించబడవు.నా క్లయింట్ సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

సం/– దేవాకర్.పి, అడ్వకేట్
ప్లాట్ నెం.180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్–500026,
ఫోన్: 27055585/27716501/ 27731757/ 27735558, మొబైల్ నెం.9849025380

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, V.Naveen S/o V.Upender, aged 24 years, Occ: Business, R/o H.No.2-123, Rachala Village, Addakal Mandal, Mahabubnagar Dist, **Applicant/ Borrower** V. Upender S/o Karernna, aged 63 years, Occ: Business, R/o H.No.2-123, Rachala Village, Addakal Mandal, Mahabubnagar Dist, **Co-applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part & parcel of residential house Plot No.25,extent 216.66 Sq.yards, in191/Voo, situated within the limits of Balsupally Village, Devarkadra Mandal,Mahabubnagar Dist,
హద్దులు : East : 25 ft road, **West:** Plot no.32, **North:** Plot no.24, **South:** Plot no.26.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ **I,MOHAMMED SHAHEEN** S/o **MD MAHAMOOD** R/o H.No:1-10-79/2/B SHAH SAB GUTTA, MAHABUBNAGAR Town and Dist Mahabubnagar T.G., hereby declare that I have changed my name from **MD HUSSAIN**(Old Name) to **MOHAMMED SHAHEEN** S/o **MD MAHMOOD** (New Name)
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748